ANDHRA JYOTI, Vijayawada, Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టు ద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజరి
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2.

సంపుటి 8 : సంచిక 330 | విజయవాడ, జూన్ 11, 1968 మంగళవారం | 6 పేజీలు : 12 పైసలు

12/113

గాజుతో నిర్మించిన మోటారుకారు

లండన్, జూన్ 10— గాజుతో నిర్మించిన మోటారు కారును లండన్‌లో ఇటీవల చూపించారు. వెళ్ళు భాగాలను, పై భాగాన్ని గాజుతో నిర్మించారు. పిల్లు ప్లాస్టిక్ పిల్లు. ఈ మోటారుకారు పేరు క్వాసార్ యూనివర్ సిటీ కార్. ఈ మోటారుకారు పొడవు ఆరు అడుగుల నాలుగు అంగుళాలు. వెడల్పు అయిదు అడుగుల ఆరు అంగుళాలు. ఎత్తు ఆరు అడుగుల రెండు అంగుళాలు. ఆరుగురు ప్రయాణం చేయవచ్చు. ఈ మోటారుకారు బరువు 1,456 పౌండ్లు. 50 మైళ్ళ వేగంతో పోతుంది. ప్రమాదం సంభవించే సమయంలో వెనుతగిలే భాగం మాత్రమే ముక్కలు ముక్కలయిపోతుంది.

కాంగ్రెసు సంస్థలో డాక్టర్ పి.సి. ఘోష్ ప్రభృతులు తిరిగి ప్రవేశం

పశ్చిమబెంగాల్ రాజకీయాలలో నూతన పరిణామం

యుగోస్లావ్ విద్యార్థుల కోర్కెలకు టిటో సమ్మతి

సంస్కరణలు అమలుపరచకపోతే తాను రాజీనామాచేస్తానని ప్రెసిడెంట్ ప్రకటన

బెల్గ్రేడ్, జూన్ 10—

యుగోస్లావ్ విద్యార్థులు కోరిన సంస్కరణలను శీఘ్రంగా అమలుపరచగలనని నిన్న రాత్రి ప్రెసిడెంట్ టిటో వాగ్దానం చేశారు. ఈ కృషిలో తాను విఫలుడనైతే రాజీనామా చేయగలనని కూడా ఆయన సూచించారు.

ప్రెసిడెంట్ టిటో జాతి నుద్దేశించి రేడియో టెలివిజన్ ప్రసంగం చేస్తూ ఇలా అన్నారు:

"ఈ సమస్యలను పరిష్కరించలేక పోతే, నేను పదవిలో వుండబోను."

బెల్గ్రేడ్‌లో జరుగుతున్న యుగోస్లావ్ కమ్యూనిస్టు పార్టీ ప్రసిడియం, కార్యవర్గాల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని, ఆ సమావేశానికి హాజరై సమస్తం 66 మంది సభ్యులు కార్మికులు, విద్యార్థుల వాంఛితాలను ఎరిపెట్టవలసిన అవసరాన్ని గుర్తించవల్సిందిగా ప్రెసిడెంట్ టిటో ప్రకటించారు.

కొత్త విధాన ప్రకటన రూపొందుతున్న దని అది కొందరు జాలం వ పడుతుగిల దని అయిన తెలియజేశారు.

ప్రెసిడెంట్ టిటో ఇంకా ఇలా అన్నారు:

"ఈ పద్ధతిలో ఎవరు పడవలవాడు ఎవర్తుతుంది అట్టవారికి మనుష్య స్థానం వుండబోదు.

"నెరుకటేతరం కమ్యూనిస్టులలో ఎవరైనా, ఏ పదవిలో వున్నా ఒకవైపున కమ్యూనిస్టు అయితే కలకాలం తమస్థానాన్ని అంటిపెట్టుకు వుండదానికి ప్రయత్నంతకాలదని నేను భావిస్తున్నాను. సమస్యలను ఎదుర్కొని, వాటిని పరిష్కరించగల సమర్థతను వారు అవకాశమివ్వాలి.

"విద్యార్థులు ఇటీవల జరిపిన ప్రదర్శన లలో వ్యక్తంచేసిన కోర్కెలలో అధికభాగాన్ని నేను అంగీకరించాను. పార్టీ కేంద్ర సంఘం కూడా ఈ సమస్యలను పరిష్కరిస్తున్నది. ఈ విషయానికి ప్రదర్శనమివ్వడం పొడ అవసరం, విద్యార్థి ప్రదర్శనలు ఎలా పరిణామాలను శీఘ్రంగా చేశాయి.

కుటుంబ సభ్యుల ముగ్గురి హత్య

ఫైజాబాద్ సమీపంలో దారుణ సంఘటన

ఫైజాబాద్, జూన్ 10—అవకతవకలు అవినీతి సంస్థలకు డైరెక్టరు అయిన శ్రీ ప్రతిందర్ వారి సంగమ. స్త్రీపతి అయిన ఆయన భార్యను, తల్లిని తృప్తిమాలను జూన్ ఎనిమిదవ తేదీన అయిన స్వగృహంలో దారుణంగా హత్యచేసినట్టు ఇక్కడకు అందిన వార్త లనుబట్టి తెలుస్తున్నది.

ఇక్కడకు సుమారు ఎద్దటుమన ప్రస్తుతి దూరంలో వున్న ఎల్కాపాలో ఈ దారుణ సంఘటన జరిగింది.

మాంసాయిదాలతో ఆ హంతకులు ముఖాలు అయిన ఇంటిలో దాటిన వారిపై అనుకోకుండా కాల్పులు, ఎదురుగిల సిబ్బందులను కొట్టుకొని, మరికొందరిని బట్టలు విప్పదీసారు, అయిదు గుర్తుల పాటు జరిగిన అగ్నిప్రమాదం వారి కిరాతకాలు కొలాయిన అవార్తలు బిట్ తెలుస్తున్నవి.

దిష్టాంతంగా ఉన్న శత్రుత్వం ఈ దారుణ సంఘటనకు కారణమని భావిస్తున్నారు.

ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు. పోలీసులు అధికారి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియా - సోవియట్ మధ్య విమాన సర్వీసు

పెంచడానికి ఉభయ దేశాల అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 10— ఇండియా, సోవియట్ దేశాల మధ్య విమానయాన సర్వీసులను పెంచేందుకు ఉభయ దేశాలు అంగీకరించాయి.

ఉభయదేశాల విమానరవాణా సంస్థల ప్రతినిధివర్గాల మధ్య జరిగిన చర్చలు సోమవారం ముగిశాయి

సోవియట్ సమాఖ్యసంస్థ ప్రస్తుతం వారానికి రెండుసార్లు విమాన సర్వీసులను నడుపుతున్నది. భారత విమానసంస్థ వారానికి మూడు సర్వీసులు నడుపుతున్నది.

సోవియట్ ప్రతినిధివర్గానికి శ్రీ అబ్దుల్ అహమద్ అలినాబోవ్ నాయకత్వం వహించారు. భారత ప్రతినిధి వర్గానికి శ్రీ జి. ఎస్. గోయల్ నాయకత్వం వహించారు.

హైదరాబాద్‌లో మతసమస్యకు వ్యతిరేకంగా అఖిలపక్ష సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10— నగరంలో ఏర్పడిన మతోద్రిక్త పరిస్థితి దృష్ట్యా మత సంస్థలకు వ్యతిరేకంగా గురువారం సాయంత్రం అరు గంటలకు అన్ని పార్టీల సంయుక్త సమావేశం హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్ సమావేశంలో జరుగుతుంది.

పట్టణాల అభివృద్ధికి కావలసిన వనరులు

పన్నుల రూపంలో సేకరించడం వినా మార్గాంతరం లేదని గవర్నరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 10—

పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు పన్నులే ప్రధానమైన వనరు అందించితే పన్నులు విధించడంలో మునిసిపాలిటీలు కాస్తారం చేయవలసిన అవసరం లేదని రాష్ట్ర గవర్నర్ ఖందూభాయ్ దేశాయ్ వేడిక్కడ అన్నారు.

ఈ ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రజా పాలనా విభాగంవారిచే నిర్వహించబడుతున్న రెండవ పునశ్చరణ తరగతులను గవర్నర్ ఖందూభాయ్ దేశాయ్ ప్రారంభించారు.

ఈ రోజు చెప్పిన పన్నుల రేటుకి గాను మనం దాచిన పెట్టుబడులను, కాని తరాలవారికి పొదుపుల రూపంలో మనం చల్లించే పన్నులను తక్కువ్ధీతోనూ ప్రతి ఎలం ముట్టుతుందని అయిన వివరించారు.

తొలుత యూనివర్సిటి ఉపాధ్యక్షులు డాక్టర్ డి. యస్. రెడ్డి అహ్వాన వచనాన్ని సమర్పిస్తూ, ఉస్మానియా విద్యాలయం ప్రస్తుతం రజతోత్సవ, జంటు జీవోత్పత్తి శాస్త్రాలలో పునశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నదని ఈ ఎనిమిది భవిష్యత్తు ఒక శాశ్వత కార్యక్రమంకొనగందని తాను భావిస్తున్నట్లు అయిన అన్నారు.

గవర్నర్ శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

"ప్రభుత్వం సహాయం చేయవచ్చునూ అయితే స్థానిక సంస్థలు తమ రాబడులను పెంచుకునే ఎద్దుటులను ప్రయత్నించాలి. ఇదొక పెద్ద సమస్యే. అయినా ధైర్యంతో ఎదుర్కోవాలి" అన్నారు.

ఎన్నికలు రోజులాలాటు పురపాలక సంఘ ఎన్నికలు. అభిరుచులను ఎరిగిన వద్దులపై కీలక గరి పేదులను వ్యాపారస్థులయం వారు ఈ పునశ్చరణ తరగతులను నిర్వహిస్తున్నారు.

ఎదుర్కొంటే ప్రజల జీవితాలు ఏ ఏ తంగా పెరిగిపోవడంతో మునిసిపాలిటీల బాధ్యతలు, ప్రాధాన్యత కూడా బాగా పెరిగినాయని, ప్రస్తుత జీవితాలు మూడు రెట్లు జీవితాలు దృష్టిలో వుంచుకుని అభివృద్ధి పథకాలను యాహాందంతాలను గవర్నర్ శ్రీ దేశాయ్ సలహా ఇచ్చారు.

నగర పరిసర ప్రాంతాలలో ఉపయోగంలో లేని ప్రాంతాలను క్రమంగా వినియోగించుకునే వారికి భూ ఆదాయ అంచనాలేయాలని అయిన అన్నారు.

కార్యక్రమం ఏ విధంగా నడిచేదున్నారో అభిప్రాయం కలిపేస్తే వుండాలని గవర్నర్ హెచ్చరించారు.

వాగ తిరుగుబాటు

నాయకులలో తీవ్ర విభేదాలు — ముగ్గురి నిర్బంధం

కోహిమా, జూన్ 10—

నాగా తిరుగుబాటు నాయకుడు "జెన్" కైటో అజ్ఞాత సైన్యం ప్రధానాధికారి "జెన్" జాహెటోను, ఆయన అనుచరులైన మరి ఇద్దరు అధికారులను ఒక రహస్య ప్రదేశంలో నిర్బంధంలో వుంచినట్టు తెలుస్తున్నది.

నాగా తిరుగుబాటు నాయకులు తమ వేళ్ళను గురువారంనాడు గోల్ హామా గ్రామం వద్ద జరిగిన సంఘర్షణల గురించి పరిశీలించినట్టు, జెన్ కైటో, జెన్ జాహెటోల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశం అనంతరం "జెన్" కైటో మాట్లాడుతూ తనను హత్య చేయడానికి "జెన్" జాహెటో ఖుర్రా పన్నినట్టు సమాచారం అందినదని తెలిపాడు.

తనపై చేసిన ఆరోపణను "జెన్" జాహెటో ఖండించగా, ముగ్గురు అజ్ఞాత సైనికులాదేశాలు నేరాన్ని ఒప్పుకుంటూ చేసిన ప్రకటనలను ఉదహరించి, వాటిని త్రోసివేయడానికి కొంతకాలం కొనసాగవలసి వస్తుందని తమ స్వప్నం చేసినట్టు కూడా జెన్ కైటో తెలియజేశాడు.

తర్వాత "జెన్" జాహెటోను, ఆయన అనుచరులైన ఇద్దరు సైనికాధికారులను నిర్బంధంలో వుంచినట్టు "జెన్" కైటో ప్రకటించారు.

ఈ ముగ్గురిని ఎక్కడ నిర్బంధించినదీ తిరుగుబాటు నాయకులలో ఎవరికీ తెలియదని అజ్ఞాత నాగ ఉద్యమం సమన్వయ వర్గాలు తెలియజేశాయి.

"జెన్" కైటో ఎక్కడ వున్నదీ కూడా తెలియదు, ఆయన రహస్య కార్యక్రమాన్ని అనుసరించి కోహిమా జిల్లాలోని ఏదో ఒక ప్రదేశానికి వెళ్ళి వుండవచ్చునని విశ్వసిస్తున్నారు.

నాగ అజ్ఞాత అగ్రనాయకులు తడదిన కొంది రోజులుగా తమకు గ్రామాలలోనే వున్నారు వారు తిరిగి సమావేశమై నూతన పరిణామాల గురించి చర్చించడానికి కనీసం మూడురోజులు పట్టవచ్చునని భావిస్తున్నారు.

"ప్రెసిడెంట్" హస్సియో ఒక రహస్య ప్రదేశంలో అజ్ఞాత అగ్రనాయకుల సమావేశాన్ని ఇదివరకే ఏర్పాటుచేశారు.

మాజీ ముఖ్యమంత్రితోపాటు మరి 12 మంది సభ్యులు లోక్‌దళ్ నుంచి రాజీనామా

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు

కాంగ్రెసుకు మెజారిటీరాగలదని శ్రీ అతుల్య ఘోష్ వివరణ

కలకత్తా, జూన్ 10—

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ లోకదళ్ నుంచి చీలిపోయి నేడు తిరిగి కాంగ్రెసు సంస్థలో చేరారు. ఆయనతో మరి పన్నెండు మంది పార్టీ సభ్యులు కూడా అనుగమించారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్లచంద్ర చుందర్ ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేశారు.

కాంగ్రెసు సంస్థ ప్రాథమిక సభ్యత్వం కోసం విరాళాలతోపాటు 13 ప్రమాణ పత్రాలు పాలాలను డాక్టర్ ఘోష్ తనకు అందజేసినట్టు అయిన ప్రకటించారు.

నేటి ఉదయం లోక్‌దళ్ నాయకులతో సమావేశం జరిపినప్పుడు ఈ పరిణామం సంభవించినట్టు డాక్టర్ చుందర్ చెప్పారు.

మరికొందరు లోక్‌దళ్ సభ్యులు కాంగ్రెసులో చేరగలరన్న విశ్వాసాన్ని డాక్టర్ ఘోష్ వ్యక్తం చేసినట్టు కూడా అయిన తెలిపారు.

దాదాపు ఒకటిన్నర గంటలపాటు జరిగిన సమావేశంలో ఉభయ నాయకులు రాష్ట్ర రాజకీయ పరిస్థితిని చర్చించారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్లచంద్ర చుందర్ ఈ విషయాన్ని విలేకరులకు తెలియజేశారు.

కాంగ్రెసు సంస్థ ప్రాథమిక సభ్యత్వం కోసం విరాళాలతోపాటు 13 ప్రమాణ పత్రాలు పాలాలను డాక్టర్ ఘోష్ తనకు అందజేసినట్టు అయిన ప్రకటించారు.

నేటి ఉదయం లోక్‌దళ్ నాయకులతో సమావేశం జరిపినప్పుడు ఈ పరిణామం సంభవించినట్టు డాక్టర్ చుందర్ చెప్పారు.

మరికొందరు లోక్‌దళ్ సభ్యులు కాంగ్రెసులో చేరగలరన్న విశ్వాసాన్ని డాక్టర్ ఘోష్ వ్యక్తం చేసినట్టు కూడా అయిన తెలిపారు.

దాదాపు ఒకటిన్నర గంటలపాటు జరిగిన సమావేశంలో ఉభయ నాయకులు రాష్ట్ర రాజకీయ పరిస్థితిని చర్చించారు.

లోకదళ్ కార్యవర్గం అత్యవసర సమావేశంలో 6.13 ఓట్ల తేడాతో కాంగ్రెసుకు పార్టీని విక్రయం చేయాలని నిర్ణయించింది. ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ తాయకత్వాన ఒక వర్గం ఈ సమస్యను నిర్ణయించడానికి పార్టీ కార్యవర్గానికి కల అధికారాన్ని ప్రశ్నించారు.

పార్టీ కాని కార్యక్రమాన్ని నిర్ణయించడానికి జూన్ 16 వ తేదీన లోకదళ్ సభ్యులు ప్రొఫెసర్ కబీర్ ఏర్పాటు చేశారు.

మార్టిన్ లూథర్ కింగ్ హత్యకేసులో నిందితుడు

అట్లాంటా కోర్టులో హాజరు

అట్లాంటా, జూన్ 10—మార్టిన్ లూథర్ కింగ్ హత్య సందర్భంలో ప్రధాన నిందితుడి అనుమానిస్తున్న జేమ్స్ ఎర్ల్ రే నేడు కోర్టులో వ్యాజ్యస్థానంలో హాజరుపరచారు. జేమ్స్ ఎర్ల్ రే కన్నడిపైన బోలీసు బందోబస్తులో కోర్టుకు తీసుకొచ్చారు.

రే అమెరికాకు అప్పగించడానికి కోరడం జరిగింది.

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, జూన్ 10 — ఇక్కడ రామకృష్ణాపురంలో నేటి పాయంత్రం 4.50 గంటలకు తీవ్రమైన అగ్నిప్రమాదం సంభవించింది.

మద్రాసు వ్యాయకాల మంత్రి శ్రీ ఎన్. మాధవన్ మద్రాసు హైకోర్టుకు ఇద్దరు అదనపు జడ్జీల నియామకాన్ని కేంద్ర నాయకత్వం మంజూరుచేసినట్టు తెలియజేశారు

యూనివర్సిటీ స్థాయిలో తెలుగులో విద్యాబోధన

అందుకు కావలసిన ఏర్పాట్లు అతి మందకొడిగా సాగుతున్నవట

భావి కార్యక్రమం రూపొందింపుకు త్వరలో ముగురు వైస్ ఛాన్సలర్ల సమావేశం హైదరాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 10—

యూనివర్సిటీ స్థాయిలో విద్యాబోధనకు తెలుగును ప్రవేశపెట్టడానికి ఇంకా 11 నెలలు మాత్రమే వ్యవధి వున్నప్పటికీ, భాషా విధానానికి సంబంధించిన అనేక విషయాలపై ప్రభుత్వం అస్పష్టంగా వ్యవహరిస్తున్న కారణంగా విద్యాబోధన తెలుగులో చేయడానికి తగిన సన్నాహాలు చాలా మందకొడిగా మాత్రమే జరుగుతున్నవి.

వచ్చే జూన్ నెల నుంచి యూనివర్సిటీ స్థాయిలో విద్యాబోధనను తెలుగులో చేయాలని నిర్ణయించినప్పటికీ తెలుగులో బోధించవలసిన పాఠ్యాంశాలు, భాషాధ్యయం, ఏకీయోగింతవలసిన పదజాలం ఇంకా తయారు కాకపోవడం ఇక్కడ బాధాకరంగా తెలియవస్తుంది.

తెలుగుభాష అభివృద్ధి శిక్షణ పరిశోధన, గ్రంథాల ప్రచురణ నిమిత్తం "సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్" ఒకవైపు తెలుగుకు కూడా ఒక ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పాలని రెండు సంవత్సరాల క్రితం ప్రతిపాదించారు. ఏర్పాటు చేసినప్పటి

(మిగతా 8 ఏ పేజీలో)

రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు బుడాపెస్ట్ విమానాశ్రయంలో హంగరీ ప్రెసిడెంట్ పాల్ లోసోంకే స్వాగతమిచ్చినప్పటి చిత్రం

కౌన్సిల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

గొట్టిపాటి బ్రహ్మయ్య, కాసు వెంగళరెడ్డి, వెంకటగిరి రాజా ప్రభృతులకు అవకాశం

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటి సమావేశం సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 10—

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసన మండలికి జూన్ 28వ తేదీన జరగనున్న ఎన్నికలో పోటీ చేయడానికి ఎదుగురు అభ్యర్థులను సెంట్రల్ పార్లమెంటరీ బోర్డుకు నేడు ప్రదేశ్ ఎలెక్షన్ కమిటి సిఫారసుచేసినట్టు తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతన ఎలెక్షన్ కమిటి సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి, సభ్యులందరు సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశం ఒక అరగంటసేపు జరిగింది.

అభ్యర్థుల పేర్లను రేపు ప్రకటించనున్నట్టు సమావేశం అనంతరం శ్రీ కాకాని విలేకరులకు చెప్పారు.

అసెంబ్లీ నియోజకవర్గంనుంచి శాసన మండలికి ఎన్నికైన సదిమంది సభ్యులు జూన్ ఒకటవ తేదీన రిటైర్ అవుతారు. అందులో ఎనమండుగురు కాంగ్రెసు సభ్యులు. వారి పేర్లు ఇవి: శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ ఆబూ యూనస్, శ్రీ ఎం. వి. గౌతమ్, శ్రీ డి. గోవిందరాజులు, శ్రీ ఎన్. వి. జగన్నాథం, శ్రీ ఎస్. మాలకొండారెడ్డి, శ్రీ ఎస్. రామచంద్రయ్య, శ్రీ పాలాది రామయ్య, శ్రీ తోట రామస్వామి, శ్రీ జి. వి. సుధాకరరావు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ కాసు వెంగళరెడ్డి, శ్రీ ఎం. ఆర్. శ్యామ్‌రావు, శ్రీ రహ్మాన్ ఖాన్ (శ్రీకాకుళం), వెంకటగిరి రాజా, శ్రీ తోట రామస్వామిగార్లను ప్రదేశ్ ఎలెక్షన్ కమిటి సిఫారసుచేసినట్టు తెలుస్తున్నది.

అభ్యర్థిత్వం నిరాకరించిన శ్రీ సుధాకర రావు అభ్యర్థిత్వాన్ని అయినపై క్రిమినల్ కేసు విచారణలో వున్న కారణంగా ముఖ్యమంత్రి అనుమోదించలేదని తెలుస్తున్నది. ప్రత్యామ్నాయ అభ్యర్థిని నిర్ణయించవలసి అయిన నూచించారు.

ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ఇక్కడి నుంచి బయలుదేరి మద్రాసు వెళ్ళేముందు ఎడవ స్థానానికి అభ్యర్థిని నిర్ణయించగలరని భావిస్తున్నారు.

శాసనమండలి ఎన్నికలు

ఇద్దరు కాంగ్రెసు సభ్యులపై క్రమశిక్షణ చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10— స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి శాసన మండలికి జరుగనున్న ఎన్నికలో కాంగ్రెసు అధికార అభ్యర్థులతో పోటీ చేస్తున్నందుకు ఇద్దరు ప్రముఖులను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం నేడు సంస్థనుంచి సస్పెండు చేశారు.

వారిలో ఒకరు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యుడు.

శ్రీ కాకాని ఒక పత్రికా ప్రకటనలోనూ పి. సి. సి. సభ్యుడు శ్రీ సి. హెచ్. సంహాద్రి అప్పలనాయుడు, నరసింహేట వందాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ప్రకాశ రెడ్డి కాంగ్రెసు అభ్యర్థులు కారని ఎలాగ ఎన్నికలు, తరంగలు స్థానిక సంస్థల నియోజక వర్గాల సభ్యులు తెలియజేశారు.

గడ్డి లారీలో ధాన్యం బస్తాలు

చెక్ పోస్టు వద్ద పట్టివేత

విజయవాడ, జూన్ 10— గడ్డి లోడుతో నిండిన లారీ మధ్యలో ధాన్యం బస్తాలను దాచి వేసుకుపోతుండగా నేటి ఉదయం అధికారులు పట్టివేసిన ఉదంతం తెలియవచ్చినది.

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా తమిరిశ నుంచి బందరుకు గుంటూరు వైపు వెడుతున్న లారీని విజయవాడ పరిసరాల్లోని గుంటూరు జిల్లా పీకానగరం చెక్ పోస్టులో తనిఖీ చేయగా మూడు బస్తాల "ఇంగారు తీలు" ధాన్యం బయటపడినవి.

ధాన్యాన్ని, లారీని, డ్రైవరును అదే పల్లి పోలీసువారికి వశపరిచారు.

ఈ వారంలో దిగ్వాటి సహసిల్‌దారు శ్రీ జి. మాధవరావు, సిబ్బంది, పోలీసు హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి. సుబ్బారావు పాల్గొన్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 10— విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 108 హైదరాబాద్ ఉష్ణోగ్రత 95 వారన్ హిట్ డిగ్రీలు

క్రిందటి జనరల్ ఎన్నికల సమయంలో ఇండియన్ యూనియన్ లీగుకు పోటీ సంస్థగా అవతరించిన సమస్త కేరళ ముస్లింలీగ్ నేడు అయినట్టు కాలికట్ వార్త.

1968 జూన్ 11 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పాడ్యమి
పాడ్యమి రా॥ 10.01 జ్యేష్ఠ ఉ॥ 7.09
మూల: తె॥ 4.21
కర్వం: మ॥ 2.13 నుంచి 3. 38 వరకు
,, రా॥ 2.56 ,, 1.21 ,,

1968 జూన్ 12 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ విదియ
విదియ: పూ॥ 6.37 పూర్వాషాఢ రా॥ 1.54
కర్వం: మ॥ 12.59 నుంచి 2.25 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

నాగ విద్రోహులు

నాలుగేళ్లుగా నాగభూమిలో కాల్పుల విరమణ అమలులో వున్నది. అది గత శుక్రవారం నాడు భగ్నమైంది.

ఈ నాలుగేళ్ళలో అప్పుడప్పుడు భారతీయ భద్రతా దళాలకు, విద్రోహులకు ఘర్షణలు చెదురుమదురుగా జరగకపోలేదు. కాని, మొన్న జరిగినంత పెద్ద ఎత్తున ఈ మధ్య ఎన్నడు జరగలేదట.

నాగభూమి ముఖ్య పట్టణం కోహిమాకు ఎనిమిదిమైళ్ళ దూరంలోనే ఈ సంఘర్షణ జరగడం కూడా విశేషం. సుమారు రెండు వందల మంది విద్రోహులు ఈ సంఘర్షణలో చనిపోవడమో, గాయపడడమో జరిగిందని తెలుస్తున్నది భద్రతా దళాలకు కూడా నష్టం వాటిల్లిందట. కాని, వివరాలింకా తెలియరాలేదు.

ఈ సంఘర్షణను బట్టి ఒక విషయం మాత్రం తెలుస్తున్నది. నాలుగేళ్లుగా నాగభూమిలో కాల్పుల విరమణ మూలంగా శాంతి నెలకొన్నది, ఈ శాంతి కాలంలో విద్రోహులు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు సాగిస్తూ వచ్చారు తమకు సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చి వెళ్ళాలని వారు గట్టిగా పట్టుపట్టారు ఇందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు. ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా వుండే షరతుపై నాగవిద్రోహులతో అవసరమైన సర్దుబాట్లు చేసుకొనడానికి మాత్రమే ప్రభుత్వం సిద్ధపడింది. దీనికి విద్రోహులు సమ్మతించలేదు. ఈ కారణంచేత నాలుగేళ్ళు జరిగిన చర్చలు విఫలమైనాయి.

అయితే, ఈ నాలుగేళ్ళ శాంతికాలాన్ని విద్రోహులు వృథా పోనివ్వలేదు. అప్పుడప్పుడు విద్రోహ చర్యలు, విధ్వంస చర్యలు జరపడం, పోటీ "ప్రభుత్వాన్ని" స్థాపించి ఊళ్ళపై పడి, గ్రామస్థులను బెదరించి "పన్నులు" వసూలు చేయడం అటుంచి, పైనికంగా కూడా వారు బలపడారు. చెదరిపోయిన తమ బలాలను కూడదీసుకున్నారు. చైనా. పాకిస్తాన్‌లకు తమ వారిని ముఠాల ముఠాలుగా పంపించి గెరిల్లా శిక్షణ ఇప్పించడం, ఆయుధాలను సంపాదించడం చేశారు

తమ సంపూర్ణ స్వాతంత్ర్యపు షరతుపై భారత ప్రభుత్వంతో ఎలాగూ సమాధానం కుదరదని తెలుసు కనుక, నాగవిద్రోహులు ఒక వంక చర్చల నాగిస్తూ, మరొక వంక సైనికంగా జాగ్రత్త పడినట్లు గ్రహించవచ్చు. ఈ కారణం చేతనే, భారత ప్రభుత్వం నాగభూమిలో కాల్పుల విరమణను మూడేళ్ల నెలల కొకసారి పొడిగిస్తూ పోవడం, విద్రోహులతో చర్చలు నడిపించడంలోని ఔచిత్యాన్ని పలువురు శంకించడం జరిగింది.

మొన్నటి సంఘర్షణలో విద్రోహులు అతినవీనమైన ఆయుధాలను ఉపయోగించారట. ఫిరంగులు, ధ్యరకం మరి ఫిరంగులు, తేలికరకం మరి ఫిరంగులేకాక చైనాలో తయారైన ఆటోమేటిక్ రైఫిల్స్, పాకిస్తాన్‌లో తయారైన స్వయంచాలిత రాకెట్లు కూడా వారు ప్రయోగించారట. వారినుంచి పట్టుబడిన ఆయుధాలను బట్టి వారు చైనా, పాకిస్తాన్‌ల నుంచి ఆయుధాలను సేకరించినట్టు విదితమవుతున్నది. ఇక ఈ విషయమే అనుమానాలకు తావులేదు అంతేకాక, వారివద్ద దొరికిన కొన్ని పత్రాలను బట్టి చైనాతో, ఉత్తర బ్రహ్మలోని కమ్యూనిస్టు తిరుగుబాటుదారతో వారికి సన్నిహితసంబంధాలున్నట్టు కూడా తెలియవచ్చింది.

కాల్పుల విరమణల్లో నాగభూమిలో శాంతి నెలకొన్నది నాగ జాతీయులలో శాంతిప్రియుల సంఖ్య ఎక్కువైంది. నిజమే. కాని. ఈ శాంతి వ్యవధిని విద్రోహులు తమ బలపడడానికే వినియోగించుకున్నారు. పోయిన పొడుగున వారు ఇంకా ఇంకా తమ బలాన్ని అధికం చేసుకోవడమే జరుగుతుంది. అందువల్ల నాగ సమస్యను ఈ ప్రమాదం దృష్టితో కూడా చూడాలి. విద్రోహుల బలం పెరిగే అవకాశాలన్నిటిని నిరోధించడమే భారత ప్రభుత్వం తన ప్రథమ కర్తవ్యంగా భావించాలి. ఈ కర్తవ్య నిర్వహణలో శాంతికి భంగం కలిగినా వెనుదీయరాదు.

శ్రీ ఈశ్వరదత్

త్రివేణీ సంగమ స్థానంలో వనిచేసినందువల్ల కాబోలు, ఆ గంగా గాంభీర్యం, ఆ యమున ఉద్వేగం, ఆ సరస్వతి స్వచ్ఛత మొన్న ఢిల్లీలో కాశ్మీరంగా కన్నుమూసిన శ్రీ కుందూరి ఈశ్వరదత్ శైలిలో కానవచ్చేవి

ఆయన కలం వేదిని విరజిమ్మినా, ఆయన గుండె అమృతాన్ని చిలికేది. అందువల్లనే, ఆయన విమర్శలో లాలిత్యం తొణికిసలాడేది.

వ్యక్తులను, వారి అలవాట్లను, అభిరుచులను పరిశీలించడంలో నేమి, సంఘటనలను అంచనా కట్టడంలోనేమి ఆయన సిద్ధహస్తుడు. వ్యక్తుల స్వరూప స్వభావాల చిత్రణలో ఆయనకు ఆయనేసాటి. అందువలనే, చిన్నప్పుడే ఆయన వ్రాసిన "పెన్‌పోర్ట్రెయిట్స్" భారత దేశంలోని ప్రముఖ రాజనీతిజ్ఞులను సయితం ఆకర్షించాయి, అలరించాయి.

ఆంధ్రదేశం ఒక సి. వై. చింతామణిని, ఒక కోటంరాజు రామారావును, ఒక భాసా సుబ్బారావును, ఒక ఎమ్. చలపతిరావును భారత దేశానికి ప్రసాదించింది. ఆ కోవలోని వారే శ్రీ ఈశ్వరదత్ కూడా.

నిర్వికల్పత్వానికి ఆయన పెట్టింది పేరు. ఆత్మ విశ్వాసానికి ఆయన మారుపేరు. అందువల్లనే. అలాంటి పత్రికా రచయితల పలెనే ఆయన ఏ పత్రికలో కూడా కుదురుకోలేకపోయారు ఎన్నో పత్రికలను ఆయన పెట్టారు. మరెన్నో పత్రికలలో ఆయన పని చేశారు.

వివిధ పత్రికలలో విభిన్నమైన బాధ్యతలలో తన స్వానుభవాలను సుబోధకమైన, హృదయంగమమైన శైలిలో వివరిస్తూ ఆయన వ్రాసిన "ది స్ట్రీట్ ఆఫ్ ఇంక్" అన్న గ్రంథం ఆయన రచనా చాతురికి మచ్చుతునక వంటిది. కాంగ్రెసు చరిత్రలో మరుగున పడిన ఎన్నో విషయాలను పరిశోధించి, వెలికితీసి ఆయన వ్రాసిన "కాంగ్రెస్ సైకోపీడియా" ఆయన పరిశోధనాదృష్టికి ప్రతీక.

ఇంతటి బహుముఖ ప్రజ్ఞావంతుడు కనుకనే ఆయన సర్ తేజ్ బహదూర్ సప్రూ వంటి రాజనీతిజ్ఞునికి సన్నిహితుడు కాగలిగారు, సర్ చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణిని పోలిన పత్రికా సంపాదకునికి సహచరుడు కాగలిగారు; సర్ మీర్జా ఇస్మాయిల్ వంటి పరిపాలనా దక్షునికి కుడిభుజం కాగలిగారు.

ఆ శైలిలోని సారళ్యం, ఆ వాక్యంలోని విన్యాసం, ఆ విషయ వివరణలోని నైపుణ్యం ఇక చూడలేమన్న భావన ఎంత బాధాకరంగా వున్నదిః

ఆయన కుటుంబానికి మా హృదయపూర్వకమైన సానుభూతి.

డాక్టర్ల నిరుద్యోగం

ఒకప్పుడు మనకు ఇంజనీర్ల కొరతః సాంకేతిక నిపుణులు చాలినంత మంది లేరని ప్రభుత్వం బాధపడేది. ఇప్పుడు కావలసినదానికంటె ఎక్కువ మంది ఇంజనీర్లు వున్నారని బాధపడుతున్నది.

ఇంజనీర్లలో నిరుద్యోగం వున్నదంటే అర్థం చేసుకోవచ్చు. వారికి స్వతంత్ర జీవనావకాశాలు తక్కువ. అధిక సంఖ్యాకులకు ప్రభుత్వం ఉద్యోగాలిస్తేనే జీవనోపాధి.

కాని, డాక్టర్లలో కూడా నిరుద్యోగం ప్రబలుతున్నట్టు ఈ మధ్య మంత్రులు తరుచుగా పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం వైద్యంలో ఉత్తీర్ణులై వచ్చే ఆరేడు వందల మందికి ఉద్యోగాలు చూపించడానికి ప్రభుత్వం సతమతమైపోతున్నదని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు మొన్న చెప్పారు.

వైద్య కళాశాలలలో ఉత్తీర్ణులైనవారి కందరికీ ప్రభుత్వం ఉద్యోగాలు చూపించలేకపోవచ్చు. కాని, ప్రభుత్వోద్యోగాలు లేకపోతే డాక్టర్లకు గడవదా? స్వయంగా బోర్డు కట్టుకుని ప్రాక్టీసు పెట్టుకుంటే జరిగిపోదా? పైగా ప్రభుత్వోద్యోగాలలో కంటె సొంత ప్రాక్టీసులోనే డాక్టరకు ఎక్కువ సంపాదన రాదా?

దేశంలో రోగాలు తగ్గిపోతే తప్ప డాక్టర్లకు నిరుద్యోగ బాధ ఎందుకు వస్తుంది?

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కాంగ్రెసు పాత్ర

శ్రీ
పెండేకంటి
వెంకటసుబ్బయ్య,
(కార్యదర్శి, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ)

గత జనవరి ఎన్నికల తర్వాత కాంగ్రెసు మహాసభ హైదరాబాద్‌లో జరిగినప్పుడు కాంగ్రెసు నాయకులలోను, కార్యకర్తలలోను ఒక విధమైన దిగ్భ్రాంతి, కాంగ్రెసు భవిష్యత్తువల్ల నిరాశాభావం అలముకుని వున్నాయి. అప్పట్లో కాంగ్రెసు వాదులను ఆత్మ విమర్శనా దృష్టిమాత్రమే కాక, అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలను పతనంచేసిన కాంగ్రెసేతర ఎజెంటువల్ల విద్వేషభావం కూడా ఏర్పరిచింది. కాని, వర్కింగ్ కమిటీకి పక్షులు ఎన్నిక వాతావరణంలో ఈ ఆత్మ విమర్శనా దృష్టి, విద్వేషభావం కూడా మాటుమణిగాయి.

కాని, ఇప్పుడు పరిస్థితి మారింది. హర్యానా మధ్యంతరపు ఎన్నికలలోను, బెంగాల్, ఉత్తర ప్రదేశ్ ఉపఎన్నికలలోను, కేరళ మునిసిపల్ ఎన్నికలలోను కాంగ్రెసు విజయాలువారిందింది. అందువల్ల, కాంగ్రెసు కార్యకర్తల మనోస్థైర్యం పెరిగింది.

అయితే, కాంగ్రెసుముందు వేడుదాలా సమస్యలు వున్నాయి, భారతీయ వోటర్లపై తమ ఆధిపత్యం చెలాయిస్తున్న కాంగ్రెసును దెబ్బతీసిన గత జనవరి ఎన్నికల ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితులు ఏవయినా మారినట్లు కనిపించాయి. అవి యునైటెడ్ ఫ్రంటులు, వాటి ఏర్పాటుపుడు, ఆర్థిక సమస్యలు, విరాళాపూరితమైన రాజకీయాలు.

ఎన్నికల సందర్భంలో యునైటెడ్ ఫ్రంట్ అనేది ఉక్కుట ఆలోచనే. కాంగ్రెసేతర వోట్లు చీలిపోకుండా చేసి, కాంగ్రెసును వోడించడానికి ఈ ఫ్రంటులు పుట్టుకొచ్చాయి. కాంగ్రెసు వ్యతిరేకత ఎంత తీవ్రంగా వుంటే వున్నప్పటికీ, ఫ్రంటుల ద్వారా తిన్న ఇది సాధ్యమైతే వుండేది కాదు. బిహార్, బెంగాల్, ఒరిస్సా, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో ఈ ఫ్రంటులు ఒక్కసారిగా కాంగ్రెసును తుడిచిపెట్టి పార్టీలవయాయి.

ఇది దాదాపు ఎన్నికల్లో, పార్టీ ఫిరాయింపులు పెరిగాయి, హర్యానాలో ప్రారంభమై మూడు రాష్ట్రాలలో పిటపర్లి కాంగ్రెసు మైనారిటీ పార్టీగా మారిపోయింది, తత్ఫలితంగా రాజకీయ వాతావరణం విషపూరితమైపోయింది,

ఈ మార్పును విప్లవంగా ప్రతిపక్షాలు భావించి, ఆనందించాయి. ఈ యునైటెడ్ ఫ్రంట్లు అవతరణ, పార్టీ ఫిరాయింపులు భారతీయ రాజకీయ రంగంలో నవశకారంభమని కాంగ్రెసేతర పార్టీలు హర్షం ప్రకటించాయి, కాంగ్రెసు నుంచి పార్టీ ఫిరాయించిన వారిని ప్రజాస్వామ్య రక్షకులని కూడా కొన్ని ప్రతిపక్షాలు వర్ణించాయి కలకత్తాలో ఫ్రంట్ ప్రభుత్వం అధికారం స్వీకరించినప్పుడు, మధ్యప్రదేశ్‌లో మిశ్రా ప్రభుత్వం పతనమైనప్పుడు ప్రతిపక్షాలు ప్రదర్శించిన ఆనందోత్సాహం అన్నిటికంటే చాలా దూరం వరకు పరిపరివిధాలుగా.

మూన్నాళ్ళ ముచ్చట

కాని, ఇది మూన్నాళ్ళ ముచ్చటే అయింది. ఫ్రంటులోని పార్టీలు చూపొందించిన కనీస కార్యక్రమాన్ని అమలుపరచే ఉద్దేశం ఆ ఫ్రంటు ప్రభుత్వాలకు లేనట్లు తెలిసిపోయింది. అధికారానికి రాగానే ఈపార్టీలు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి బదులు వ్యక్తిగతంగా ప్రయోజనం పొందడానికి దేనికి అది ప్రయత్నించడం మొదలయింది. "హనీమూన్" తర్వాత స్థితిమారింగా కుదురు కావడానికి ఫ్రంటులు ప్రయత్నిస్తున్నవని రాజాజీ చెప్పినప్పటికీ, వాటిలోని పార్టీల మధ్య పరస్పర ప్రేమ అవేదన క్రమ అని తేలిపోయింది

ఎన్నెండుమాసాలు తిరగకముందే మన రాజకీయ వ్యవస్థ స్వరూపం మారిపోయింది. తగ్గయినాడాక లేని ఫ్రంటు ప్రభుత్వం అంటూలేదు.

కేరళలో ముఖ్యమంత్రి తనసహచర మంత్రుల చర్యలను ఖండించడం, మంత్రులు పరస్పరం విమర్శించుకొనడంవంటి తమాషాలను మనం చూస్తున్నాము.

ఒక పార్టీకి కూడా అంతఃకలహాలు కనిపిస్తున్నాయి. ఫ్రంట్ ప్రభుత్వాలను నడిగొట్టడానికి ఒక ఎస్.ఎస్.పి నాయకుడు కాంగ్రెసును హోమమంత్రి చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నట్లు మరొక ఎస్.ఎస్.పి.నాయకుడు ఆరోపించిన సంగతి మనకు తెలిసినదే. బిహార్‌లోని సంయుక్త ప్రభుత్వాన్ని కూడండి, దాన్ని భారతీయ క్రాంతిదళ్ ఒకప్రక్క సమర్థిస్తు న్నది. మరొక ప్రక్క వ్యతిరేకిస్తున్నది. మధ్యప్రదేశ్‌లో జనసంఘం అక్కడి ఫ్రంట్ ప్రభుత్వంలో వున్నదీలేనిదే ఎవరికి తెలియదు.

కనీస కార్యక్రమాలను భగ్నం చేయడం ద్వారాను, వారి మార్పిడులను బలపరచడం ద్వారాను కాంగ్రెసేతర పక్షాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంకి తలవంపులు తెచ్చాయి. కాంగ్రెసులో లోపాలు వుండవచ్చు. కాని, 20 సంవత్సరాలు అధికారంలో వున్న తరువాత కాంగ్రెసులో లోపాలు ప్రవేశించాయి. కాని, కాంగ్రెసేతర పక్షాలు అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే అవి పతనమైతే ఇక పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎవరికైనా విశ్వాసం ఎలా కలుగుతుంది?

కాంగ్రెసును కూడా ఈ విషయంలో నేను విమర్శించవలసి వుంటాను. మనం కూడా తప్పులు చేశాము. ఉదాహరణకు, పార్టీ మార్పిడులను ప్రోత్సహించడం ద్వారాను, మైనారిటీ ప్రభుత్వాలను బలపరచడంద్వారాను మనం ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చయలేదు. అధికారంకొసం ఆరాటపడ కొంటుంటే నాయకులు, కార్యకర్తలు కూడా వీరిని గుణపాఠాన్ని మనం చేసుకోవాలి నా కోర్కె. కాగా, నేడు మనకు కనిపిస్తున్నదృశ్యం మనం అంతగా ఆనందపడవలసింది ఏమీలేదు. కాంగ్రెసేతర ప్రభుత్వాలను అధికారంలో తీసుకువచ్చిన మార్పు అద్భుతమైనదని భావించడమే, అది తప్పుగా పరిణమించింది. అలాగే ఇటీవల కొన్ని రాష్ట్రాలలో ప్రజాభిప్రాయం కాంగ్రెసుకు అనుకూలంగా మారిందంటే, అది యునైటెడ్ ఫ్రంటుల పరిణామాలకు ఒక గుణపాఠం మాత్రమే. అది ఏదిగా 1967 జనవరి ఎన్నికలలో ఫ్రంట్లు వొడ్డిన సంవాదంచగిలిగా యుంటే, కొన్ని కాంగ్రెసు మంత్రివర్గాలు ప్రదర్శించిన అవినీతి రాజకీయాలు, కొందరు కాంగ్రెసు వాదులు పరస్పరం ఓడించుకొనడానికి చేసిన ప్రయత్నాల ఫలితమే.

కేరళ హరియానా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో కాలు పంపాదించిన విజయాలకు కాంగ్రెసు తనకుతాను అభినందించుకొనక్కరలేదు ఫ్రంటులలో పనిగట్టితిరుగుతూ ప్రజలు కాంగ్రెసును రెండవ అవకాశం యిస్తే అది తనను తాను సరిదిద్దుకోగలదా అని ప్రజలు అలోచిస్తున్నట్టు మనం జ్ఞాపకం చేసుకోవాలి.

కాని, నాకు అందోళన కలిగించే అంశమేమంటె ఫ్రంటు అనేవి కనిపిస్తున్నవి. పరూపమైన సిద్ధాంతి, అయా పార్టీలు దాని మధ్య వాతావరణాన్ని వెదుకొనడంతోను, ఫ్రంటు పట్ల ప్రజలు తొందరపడరాని కాయు వాదులుని తిప్పుకొన్నట్టుగా ప్రతిపక్షాలు అనుకోక లేనంత గుర్తిస్తే, అవి వాటికి, దేశానికి కూడా మంచిది.

అంతరంగిక అనుకూల పరిస్థితి అఖిలభారత రాజకీయరంగం నేడు ఒక్కటి కూడా లేదు, విటికి దేనికి లేనంతమంది నిష్ఠయిత కూడా లేదు, వారి కచ్చ సత్యాగ్రహానికి వారి భూమి సత్యాగ్రహానికి, లేకపోతే బాగా ప్రచారమివ్వబడిన కేరళ దంపతి పోరాటానికి ఏమిగతివట్టింది వారిని చెప్పమనండి,

కాంగ్రెసు కాక, ఏ పార్టీలో ప్రజాస్వామికమైన, సెక్యులర్ పక్షాలు ఇండియాలో అభివృద్ధిచెందగలవా? కాంగ్రెసుకు ప్రత్యామ్నాయం ఒక ప్రక్క మతతత్వమూ, లేదా భూస్వామ్య తత్వమూ? లేక కమ్యూనిజమేనా? ప్రజాస్వామికవాదిగా ఈ ప్రశ్నలకు జవాబులు నన్ను అందోళన పరుస్తున్నాయి.

ఇతర పార్టీలు అడపిలో అక్కడక్కడ చెదురుమదురుగా ఉనికించి పోరాడవలె వుటూ కాంగ్రెసు మాత్రమే ఏకైక అఖిలభారత ఎజెండా వున్నంత వరకు వివిధ రాజకీయవర్గాల మధ్య తమకు నచ్చిన దాన్ని ఎన్నుకొనడానికి మన ప్రజాస్వామ్యం ప్రజలకు సమర్థమైన సాధనంగా వుపకరించుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సమానమైన పెద్ద పాత్రలు వుండడం అవసరం. ఈ పరిణామక్రమం వద్దనలే రావడానికి కాంగ్రెసు తోడ్పడాలి.

ఇందుకు కొంతవరకు ఆత్మత్యాగానికి, ఆత్మనిరోధానికు కాంగ్రెసు సిద్ధంకావాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కీర్తులను బలపరిచడానికి ఏ పార్టీ పెరుగుదల తడ్డుపడదో అలా ముందుగా నిర్ణయించుకోవాలి. అలాంటి పార్టీలు ఏర్పడినప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఇప్పటివలె అవకాశం లాగానే దాన్ని పడగొట్టడానికి కాంగ్రెసు యత్నించకుండా, అలాంటి ప్రభుత్వానికి అనుకూల సహకారమివ్వడానికి అది యత్నించాలి, కాంగ్రెసు మాత్రమే పరిపాలించడానికి అర్హుడనే భావాన్ని అభిప్రాయాన్ని కాంగ్రెసువాదులు విడనాడాలి, అధికారంలో వున్నప్పుడు ఎలావుంటారో అలాగే ప్రతిపక్షంలో వుండడానికి కూడా వారు అలవాటుపడాలి, అలాంటి పార్టీలు అభివృద్ధిచెందాలంటే వారు మంచి తనలోకి పార్టీ ఫిరాయింపులను కాంగ్రెసు ప్రోత్సహించరాదు.

అదృష్టం వల్లనా, ఎవరైనా కాంగ్రెసులో చేరవచ్చునన్న ఆహ్వానం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి హానికరం. అది కాంగ్రెసు పార్టీపరిగా ఎవిచేయడానికి కూడా అవరోధమే.

అన్ని వాగులు, వంకలు తనలో యిముడ్చుకునే గంగానదివలె కాంగ్రెసు కలకాలం వుండలేదు. కాంగ్రెసు సాంఘికపరివర్తనను సాధించడానికి ఒక సాధనం మాత్రం. ఆ సాధనంగానే అదిప్రజల భక్తి విశ్వాసాలను చూరగొనగలదు. కాని, అలాటి సాధనంగా అది లేకపోయినట్లయితే, పరివర్తనకి దానికి హక్కు ఎక్కడిదీ? నేడు కాంగ్రెసులో భూస్వామ్య వర్గాల దగ్గర నుంచి కమ్యూనిస్టు అభిమానులవరకు వున్నారు. కుల, మతతత్వవాదులు కూడా వున్నారు. ఈ వర్గాలన్నీ కలగా పులగపు తత్వాన్ని తొలగించాలి.

ఏక అదృష్టంతో కిట్టబడిన కార్యకర్తలు మనకు కావాలి.

ప్రజలను, ప్రభుత్వంలో వున్నవారికి మధ్య అగాధం పెరిగినప్పుడు ఏమయినా కావచ్చు అని దూరదృష్టితో ఆలోచించే ఉదాహరణలు ఇంకా దేశంలో మనకు చాలా వున్నాయి. ఈ అభిప్రాయం కాంగ్రెసులో నెర్పడిందంటే దాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని అందుకుంటే ముందు గ్రహించాడు బాధ్యతాయుతమైన స్థానాలను అధిష్ఠించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు. ప్రధాని నేడు యువకులను హెచ్చు అవకాశాలనిస్తూ వుండడం అదృష్టం. ప్రభుత్వంలోను, పార్టీలోను కూడా మరింత బాధ్యతాయుతమైన స్థానాలను యువకులు అధిష్ఠించడానికి వీలుగా ఈ సంప్రదాయాన్ని నిలిపివేయాలి.

ఇందుకు కాంగ్రెసు నాయకత్వం సిద్ధం కావలసినది పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో కాంగ్రెసు నిర్వహించవలసిన పాత్రమనాయగుర్తించాలనడానికి గీటురాయివంటిది. ఎదుటపక్షాలనుంచి పొసలికం, మెజారిటీ, ప్రజాస్వామ్యం మొదలైన అదర్శాలతో ఎటిష్టమైన, సమర్థమైన కాంగ్రెసే బలిష్టమైన, నిర్మాణాత్మకమైన ప్రతిపక్షాన్ని ప్రోత్సహించగలదు. అప్పుడే ప్రజాస్వామ్యపు పునాదులు గట్టిపడగలవు. దాన్ని పాలించవలసి వుండడమే, నేడు మనం ఎదుర్కొంటున్న రాజకీయ సవాలు.

దిగుమతులపై ఆధారపడిన చేతిపరిశ్రమలు

దేశీయ వస్తువులతో ఎగుమతులు స్వల్పమట

హైదరాబాద్, జూన్ 10— చేతి పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతులలో అధికశాతం ప్రధానంగానో ప్రత్యేకంగానో దిగుమతి చేసుకునే ముడిసరుకులపై ఆధారపడినట్టు అఖిల భారత చేతి పరిశ్రమల మండలి పరిశీలన తెలుస్తున్నది.

1965-66 సంవత్సరంలో ఎగుమతి చయబడిన 18 రకాల 36 లక్షల వస్తువులు దిగుమతి చయబడిన ముడిసరుకుల పైననే ఆధారపడినవని, దేశీయమైన ముడిసరుకుల నుంచి ఎగుమతిచేసిన వస్తువుల విలువ కేవలం ముప్పయి లక్షలని తెలుస్తున్నది, ఎగుమతి చయబడిన వస్తువులలో సగటువగల వస్త్రాలు వంటి వున్నాయి. అయితే ఇవన్నీ, దిగుమతి చయకనే ముడి సరుకులపై ఆధారపడి వాటి విలువ రూపాయి మారకం విలువ తగ్గింపుకు పూర్వం దిగుమతుల విలువ 4 కోట్ల 26 లక్షలని వుండేవని తెలుస్తున్నది.

రూపాయి మారకం విలువ తగ్గింపు అనంతరం దిగుమతులపై ఆధారపడడం ఎగుమతులు కొత్త పుంతలు తొక్కి పెట్టింది. ఉత్పత్తి ఖరీదు 45 శాతం దాటి కరణం వరకు పెరిగింది. ఇప్పటిలో ఎగుమతులు గాక ఉత్పత్తిగాక పెంచే అవకాశాలు లేవు

ఏమైనా ఈ సంవత్సరం 4 కోట్ల 33 లక్షల ఎగుమతుల లక్ష్యాన్ని సాధించవచ్చు వస్త్ర పోర్టు భావిస్తున్నది.

హైదరాబాద్‌లో శాంతి పరిరక్షణ

సిటీ కాంగ్రెసు ఆధ్వర్యంలో ఊరేగింపు

హైదరాబాద్, జూన్ 10—నగర ప్రజలలో మత సహనాన్ని పెంపొందించే నిమిత్తం హైదరాబాద్ సిటీకాంగ్రెసు అధ్వర్యాన శాంతిదళం ఊరేగింపు యాకుత్‌పురా, చందానగర్, దబీర్‌పూర్ ప్రాంతాలగుండా సాగింది.

ఈ ఊరేగింపు జరిగిన తరువాత ఒక శాంతి సమావేశం జరిగింది. నగరంలో శాంతిని, మతసహనాన్ని పరిరక్షించాలని ఈ సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ప్రమాణాలు చేశారు.

పరిశ్రమల మంత్రి శ్రీ వి. విశ్వనాథం, సిటీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ రహమత్ అలీ, శాంతి సంఘం కన్వీనర్ శ్రీ రాజాలింగయ్య, శ్రీ ఎల్. నారాయణ, శ్రీ జి. వెంకటేశం, శ్రీ ఎం. ఎ. రషీదల్లో ఈ సమావేశంలో ప్రసంగించారు.

నరేంద్రజీ సూచన

హైదరాబాద్, జూన్ 10— మతకలహాలు ఇతర మనిషి పద్దులలో తలెత్తకుండా అర్థప్రతిపత్తి ఎలా అధ్యక్షులు నరేంద్రజీ ఒక ప్రకటన విడుదల అన్నారు.

ఇటువంటి కలహాలకు కారణమైన శక్తులను ఉద్రేకపరిణామాలకు బాధ్యులను, దేశంలో అరాజకత్వం కలిగించే తద్వారా దేశ అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కలిగించడానికి శత్రు దేశాలతో సంబంధాలను నెరపుతున్న శక్తులను కనుగొనడానికిగాను ప్రభుత్వం ఒక న్యాయ విచారణ సంఘాన్ని ఏర్పరచాలని అయన సూచించారు.

సహకార ఉద్యమం అభివృద్ధికి అడ్డంకులు

కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

మాండ్యా (మైసూరు), జూన్ 10—

సహకార భావాన్ని పెంపొందించి, అనేకలాది భారతీయులను పెన్నిడుతున్న కరవు రాక్షసిని పారద్రోలడానికి సహకార సంఘాల సభ్యులు, అందుకు పాటుపడిన ఇతరులు పూనుకోవాలని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ విజ్ఞప్తిచేశారు.

మైసూరు స్టేట్ కోఆపరేటివ్ మహాసభలో విన్న ప్రసంగిస్తూ పై విజ్ఞప్తి చేశారు. కులతత్వం, గుత్తాధిపత్యం, వ్యక్తుల పలుకుబడి, స్వార్థం, కోఆపరేటివ్ విధులను అడ్డగించిన వాటికి గాక ఇతర వాటికి మళ్ళించడంవంటి చెడుమార్గాలంగా కోఆపరేటివ్ ఉద్యమం విజయాలను అడ్డుకుంటున్నామని అయన చెప్పారు. కోఆపరేటివ్ ఉద్యమం బాగుపడాలంటే వీటిని తొలగించాలన్నారు.

పొదుపులు కలిగించడంలో పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాలకు తీవ్రమైన తేడాలున్నాయని, గ్రామీణ ప్రజలకు దాదాపు అన్ని పొదుపులు విరాళరూపంగా బదులుతున్నాయని, దీనివలన వ్యవసాయ సహాయ పొదుపులు కూడా భూమిలేని వ్యవసాయ కార్మికులకు విరాళరూపం బదులుతున్నాయని అయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో వివిధరకాల కోఆపరేటివ్ పద్ధతులు ఉన్నాయని, వాటిమధ్య సమన్వయంలేదని అయన విమర్శించారు.

కోఆపరేటివ్ ఉద్యమం స్వయం పోషకంగా ఉండడానికి అయన కొన్ని మార్గాలు చేశారు.

మహాసభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అభివృద్ధి, వంచేయతీరాజ్, సహకార, కాళ్ళ మంత్రి శ్రీ పి. ఎం. నందగౌడ్ మాట్లాడుతూ అభివృద్ధిమయమైన సూచనలను చాలా కొద్దికాలంలోనే అమలు జరపడానికి ప్రయత్నిస్తామని హామీ యిచ్చారు.

తర్వాత విన్న సాయంత్ర కేంద్రమంత్రి అదునాతన వ్యవసాయ పద్ధతుల్లో ప్రాజెక్టులు ఇస్తూ ప్రారంభోత్సవంచేశారు, అధ్యక్షత వహించిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అధ్యక్షత వహించారు.

ఆ మిల్లు నిర్మాణానికి 24.64 లక్షల రూపాయలు ఖర్చు అయింది. ఇటువంటి మిల్లులు భారత దేశంలో ఇంకా అయిదు మాత్రం ఉన్నాయి.

రష్యన్ సహకారంతో ట్రాక్టర్ ఫ్యాక్టరీ

యు. పి. లో స్థాపనకు న్యూఢిల్లీ సంస్థచే ప్రతిపాదనలు సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 10— ఉత్తరప్రదేశ్‌లో "లోక్" వద్ద రష్యన్ సహకారంతో ఒక ట్రాక్టరు ఫ్యాక్టరి నెలకొల్పడానికి ప్రస్తుతం రష్యన్ ట్రాక్టర్లు దిగుమతి చేస్తున్న స్థానిక సంస్థ ఒకటి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించింది.

నాలుగు కోట్ల రూపాయల వ్యయంతోగాను ఈ ప్రాజెక్టు నాలిగా 14 నుంచి 20 హార్స్ పవరుగల 10 వేల ట్రాక్టర్లను, 60 హార్స్ పవరుగల అయిదు వేల ట్రాక్టర్లను ఉత్పత్తి చేయగలదు.

దొంగ ప్యాసులోర్టుల జారీ

కలకత్తాలో అరెస్టులు

కలకత్తా, జూన్ 10— పశ్చిమ బెంగాల్ హోమ్‌శాఖలో ప్యాసోర్టు విభాగానికి చెందిన అధికారి మినుము బెనర్జీని, మరొక చైనీయుని నిన్న పోలీసుల

సహకార సంఘాల నిర్వహణలో సమగ్రమైన మార్పులు

వచ్చే 11, 12 తేదీలలో ముఖ్యమంత్రులచే పరిశీలన

పలుకుబడిగల వర్గాల ఆధిపత్యం తొలగింపు జరగగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

మాండ్యా, జూన్ 9—

సహకార ఉద్యమంలో సమగ్రమైన మార్పులను తీసుకువచ్చే విషయం గురించి వచ్చే 11, 12 తేదీలలో మద్రాసులో జరిగే ముఖ్యమంత్రుల, రాష్ట్రాల సహకార శాఖామంత్రుల సమావేశం అనంతరం పరిశీలిస్తామని కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు తెలియజేశారు.

ఈ సమావేశంలో సహకార ఉద్యమం, సమాజాభివృద్ధి, కృషికి గురించి ముఖ్యమంత్రులు, రాష్ట్రాల సహకార శాఖామంత్రుల అభిప్రాయాలను తెలుసుకొన్న తరువాత సహకార రంగంలో ప్రస్తుతం వున్న లోపాలను తొలగించు, సమగ్రమైన మార్పులను తీసుకువచ్చుటం గురించి పరిశీలన జరగగలదని శ్రీ జగజీవన్‌రామ్ వివరించారు.

సహకార ఉద్యమంలో ప్రస్తుతం సహకారం, నిధులపరం లోపించిందని ప్రజలలో సహకార వ్యాప్తికి మార్కెటింగు సంఘాలు ఏర్పరచడంలో ఎలాంటివుటంకరగిందని ఆయన అన్నాడు.

పలుకుబడి గలిగినవారి గుత్తాధిపత్యం కింద సహకార సంఘాలుండడం విచారకరమని ఆయన అన్నారు.

సహకార ఉద్యమంవల్ల విద్యావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

సహకార రంగంలో మార్పులు తీసుకు రావడంలేదు. కొనుగోలుదారుల అధికారం నుంచి దానిని తొలగించడంలేదు రాజకీయ నేతలు, అధికారులు తొడ్పడాలని ఆయన అన్నాడు.

ఆహార ధాన్యాల అంతర్ రాష్ట్రీయ రవాణా సమస్య

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడం, గోదాములపై అంతర్ రాష్ట్రీయ రవాణాపై వున్న ఆంక్షలను తొలగించి ప్రవేశపెట్టడం కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు స్పష్టపరచారు.

ఇప్పుడు కంట్రోళ్ళు తొలగిస్తే వర్తకులు మార్కెటు లాభాలు పొందగలరని ఆయన నేటి రాత్రి ఎత్తివేయడంతో మాట్లాడుతూ అన్నారు.

కొత్తపంట చేతికివచ్చినప్పుడు మాత్రమే ఈ సమస్యను గురించి పరిశీలించవలసినదని ఆయన అన్నారు.

పానీపట్ 800 లక్షల టన్నుల నుంచి నేటి కొత్త టన్నుల ఆహారధాన్యాలవరకు ఉత్పత్తి పెరిగిందని మంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

కొత్తపంట చేతికివచ్చినప్పుడు మాత్రమే ఈ సమస్యను గురించి పరిశీలించవలసినదని ఆయన అన్నారు.

పానీపట్ 800 లక్షల టన్నుల నుంచి నేటి కొత్త టన్నుల ఆహారధాన్యాలవరకు ఉత్పత్తి పెరిగిందని మంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

అమెరికాలో ప్రతి అరగంటకు తుపాకులకు ఒకరు బలి

వాషింగ్టన్, జూన్ 9—అమెరికాలో రోజు రోజుకు, వారం వారానికి తుపాకీ కాల్పులకుగురై మరణించేవారి సంఖ్య ఎక్కువవుతున్నది. వియత్నాం యుద్ధంలో మరణించే అమెరికన్లకంటే, వారి స్వదేశంలోనే తుపాకీ కాల్పుల వల్ల అధికంగా మరణిస్తున్నారట. ప్రతి అరగంటకు అమెరికాలో సగటున ఒకరు తుపాకీ కాల్పులవల్ల మరణిస్తున్నారు.

అమెరికాలో తుపాకులను సులభంగా కొనవచ్చు. ఇతర దేశాలలోని ప్రజలు ఈ విషయాన్ని నమ్మకపోవచ్చు. కాని ఇది ముమ్మాటికి వాస్తవం.

అమెరికాలో ఎవరైనా కాదను కొని, దానిని పడవదలచుకుంటే రైఫిల్ పెట్టెను వ్యాపారి వుండాలి అంతేకాకుండా దానిని రిజిస్టరు చేయించాలి. కాని ఒక తుపాకీని కొనడానికి అమెరికాలో ఎట్టి లైసెన్సు పొందనవసరం లేదు. పెట్టె స్థానే కొనవసరంలేదు. అమెరికాలోని 50 రాష్ట్రాలలో ఎడు రాష్ట్రాలలో మాత్రమే పోలీసు అనుమతితోనుండా సైనికుడు గాని, రివాల్వరు గాని కొనకూడదు. అయితే రైఫిల్ గాని, పెద్ద తుపాకీగాని ఎట్టి లైసెన్సు లేకుండానే కొనవచ్చు, వినియోగించవచ్చు.

అసలు అమెరికాలో ఎన్ని తుపాకులున్నవో ప్రభుత్వానికి తెలియదు. అయితే 20 కోట్ల తుపాకులు అంటే మనిషికి ఒక్కొక్కటి చొప్పున వున్నట్లు అంచనాల వలన తేలుతున్నది. గత ఏడాది అమెరికాలో 15 వేల మంది తుపాకీతో కాల్పులకు ఆత్మహత్య చేసుకొన్నారు. తుపాకీ పేలుడు ప్రమాదాల వల్ల 2500 మంది మరణించారు. మరి తుపాకీ గత సంవత్సరం తుపాకీ కాల్పుల వల్ల 20 వేల మంది ప్రజలు మరణించారు.

ఈ శతాబ్దం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాలో తుపాకుల వల్ల నేడు న్నర లక్షల మంది ప్రాణాలను కోల్పోయారు. అంటే ఈ సంఖ్య ప్రథమ ప్రపంచ సంగ్రామంలో మరణించిన అమెరికన్ సంఖ్యకంటే 14 రెట్లు ఎక్కువ. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో మరణించిన వారి సంఖ్యకంటే మూడు రెట్లు ఎక్కువ.

ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులపట్ల అత్యాచారాలు

చర్చకు రాష్ట్రమాజీ మంత్రిణి సదాలక్ష్మిచే సమావేశం ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 10— రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో హరిజనులపట్ల జరుగుతున్న అత్యాచారాలను గురించి చర్చించే నిమిత్తం రానున్న శాసనసభ సమావేశ కాలంలో రాష్ట్రంలోని హరిజన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని మాజీ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ఏర్పాటు చేస్తున్నారు.

కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్యల సలహాలమేరకు శాసనసభ్యుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు శ్రీమతి సదాలక్ష్మి నేడిక్కడ ప్రకటనలో తెలియజేశారు.

నాల్గవ ఎంచుకున్న ప్రణాళిక

కేంద్రంతో తిప్పి పంపేదాలు రావచ్చునని శ్రీ నంబూద్రిపాద్ వెల్లడి

బొంబాయి, జూన్ 10— నాల్గవ పంచవర్ష ప్రణాళిక విషయంలో కేంద్రంతో కేరళ, ఒరిస్సా ప్రభుత్వాలమధ్య తీవ్రమైన భేదాలు తలెత్తవచ్చునని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు పేర్కొన్నారు.

ప్రణాళిక వనరులు, పరిధి సహాయం మున్నగు అంశాలపై తమ వైఖరికి కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వం విధానానికి తీవ్ర వ్యత్యాసం వున్నదని ఆయన అన్నారు.

విదేశ సహాయం, వేతనాలు, ఆహార ధాన్యాల సంపత్తి మున్నగు అంశాలపైతమ వాదనల్లో మధ్య అంగీకారం సాధించడానికి కొత్త స్థానాలతో సంప్రతింపులు జరగాలని ఆయన అన్నారు.

ఈ జాతీయ సమస్యలపట్ల సమష్టి దృక్పథం రూపొందించడం అతివాద పార్టీలకు సాధ్యమైనప్పటికీ కొందరి ఆయన సంకుచిత వాదాలతో మాట్లాడుతూ అన్నారు.

కేంద్రం రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని పక్షంలో కేరళ ప్రభుత్వం సంపదన ప్రభుత్వం వద్ద సాధారణ ఎన్నికలవరకు అధికారంలో వుండగలదని ఆయన అన్నారు.

యు. పి. లో పూర్తిగా జనసంఘ ప్రభుత్వం!

స్థాపనకు గట్టి కృషి చేయగలమని పార్టీ నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ వివరణ

లక్నో, జూన్ 10—

వచ్చే మధ్యంతరం ఎన్నికల తరువాత ఉత్తర ప్రదేశ్‌లో "మొత్తం జనసంఘం పార్టీ ప్రభుత్వం" ఏర్పాటు చేయడానికి వీలైన స్థానంలో ఉండేందుకు తమ పార్టీ తీవ్రమైన గట్టి కృషి చేస్తుందని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉత్తర ప్రదేశ్ జనసంఘం దశమ వార్షిక మహాసభ రెండు రోజుల సమావేశం అనంతరం ఎన్నికల విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై ప్రకటన చేశారు.

తమ పార్టీ ప్రధానంగా ఒంటరిగా నేపోటీ చేస్తుందని, ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తుపెట్టుకోదని కూడా ఆయన తెలియజేశారు. కొద్ది స్థానాలు, కొద్ది స్థానాల విషయంలో ఎన్నికల అర్థంలో చెయ్యకుండా విషయం పరిశీలిస్తామన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోను, పశ్చిమ బెంగాల్‌లోను జరగబోయే మధ్యంతర ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల పూర్వ పత్రాన్ని, ఈ సమస్యపై పార్టీయిన్ని జూన్ 14 నుంచి మూడురోజులపాటు గౌహతిలో జరిగే పార్టీ కార్యవర్గ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకోబడుతుందనికూడా ఆయన చెప్పారు.

ఉత్తర ప్రదేశ్‌లో మెజారిటీ స్థానాలలో తమవారి గెలుపొందగలదని ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. ప్రజలలో పార్టీ చేసిన కార్యక్రమాలు కాకుండా, కాంగ్రెసు ఎత్తు, జనసంఘాలపై ప్రభుత్వాలలో ప్రజలలో వున్న అసంతృప్తి తమ విజయానికి కారణాలుగా అయన చెప్పారు.

ఎన్నికల ప్రణాళికను అక్టోబరు 27, 28 తేదీలలో జరిగే పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆమోదిస్తామని కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వం తనమాట నిలబెట్టుకోవడం, ఉత్తర ప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి ప్రత్యామ్నాయ మార్గం తమ పార్టీకి లేదని ఆయన చెప్పారు.

ఇటలీలో ప్రభుత్వ సంక్షోభం

రోమ్, జూన్ 10—ఇటలీ ప్రభుత్వ సంక్షోభాన్ని అంతం చేయడానికి నిమిత్తం నూతన మంత్రివర్గ నిర్మాణానికి ప్రయత్నించాలని క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ నాయకుడు మరియానో రూమర్‌ను నేడు ఇటాలియన్ ప్రెసిడెంట్ సర్గాత్ కోరారు.

ప్రెసిడెంట్ అభ్యర్థనాన్ని శ్రీ రూమర్ అంగీకరించారు. ఎడమపైన సెంటర్-లెఫ్ట్ మిశ్రమ ప్రభుత్వ పునర్నిర్మాణానికి గల అవకాశాల గురించి ఆయన పార్టీనాయకులతో సంప్రదిస్తున్నారు. పార్టీ నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

పంజాబ్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం

కేంద్ర, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు ఈ నెలలో తిరిగి చర్చలు జరుపగలరు

చండీగఢ్, జూన్ 10—పంజాబ్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడానికి కేంద్ర, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు తిరిగి ఈ నెలలోనే చర్చలు జరపగలరని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

రాజకీయ వ్యవస్థలో మార్పులు అవసరమని భావిస్తున్నట్లు, రెండు అప్రూవ్డ్ పక్షాలు చెప్పినందున హైకోర్టు తీర్పు నిచ్చిన దృష్ట్యా రాష్ట్రపతి పాలనను తొలగించి అసెంబ్లీ ఎన్నికలు జరపడం అంటే మళ్ళీ జాగ్రత్త అవకాశాలు లేవని అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అప్పీలుపై జూలై 15 వ తేదీన విచారణ జరుగుతుంది.

హైకోర్టు తీర్పువల్ల సస్పెండ్ అయిన రాజ్యాంగ సంక్షోభాన్ని రెండు నెలల పరిమితిలోపు పరిష్కరించవలసినదని వ్యాఖ్యానించింది. అభిప్రాయ వ్యక్తీకరణలు అభిప్రాయపడుతున్నారు. ఒకటి హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు సమర్థించడం కోసం మార్గం రాష్ట్ర పరిపాలనను కేంద్రం చేపట్టడం.

హైకోర్టు తీర్పునే భావించినట్లయితే సుప్రీం కోర్టు తీర్పు పక్షంలో ప్రస్తుత అస్థిర పరిస్థితి కారణంగా వ్యయాన్ని ఆమోదించడానికి కనీసం రాష్ట్ర కొనసాగింపుకు కూడా అధికారం వుండదు.

అయితే రాష్ట్ర పరిపాలనను కేంద్రం చేపట్టి, రాష్ట్రపతిపాలన ప్రత్యేక అధికారులతో రాష్ట్ర వ్యయాన్ని ఆమోదింపజేయవచ్చు.

ఆంధ్ర డాక్టర్ల కసరత్తు రాజస్థాన్ అభ్యర్థన

రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు మంత్రి శ్రీ నరసింహారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 9—

రాజస్థాన్‌లో పనిచేయడానికి కొంతమంది డాక్టర్లను పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజస్థాన్ ప్రభుత్వం అభ్యర్థించినట్లు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ వెల్లడించారు.

ఈ విషయం పరిశీలనలో వున్నదని కూడా ఆయన చెప్పారు. డాక్టర్లను కేవలం ఎడారి ప్రాంతంలో కాకుండా, దాని పరిసర తూర్పుకి అన్ని ఏర్పాటు అయినప్పుడు "ఉదయపుర ప్రాంతంలో" పనిచేయడానికి రాజస్థాన్ ప్రభుత్వం అంగీకరించిన పక్షంలో డాక్టర్లను ఇవ్వడం గురించి ఆలోచిస్తామని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం మెడికల్ ప్రాక్టీషనర్లను అభినందించిన దృష్టిలో వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి, ప్రజానీకం పై ఉద్యమం చేయడానికి గుర్తించి అలా పనికి పై ఉద్యమం చేయడానికి అనుమతి లభించినట్లయితే కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వుందని లేదని మంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

రాష్ట్రంలో డాక్టర్ల అవసరాన్ని మించి వున్నారని, ఈ సంవత్సరం కొత్తగా పట్టభద్రులైన విద్యార్థులు సుమారు 700 మంది డాక్టర్లను ఏంచేయాలో తెలుసుకోవడం లేదని మంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

ఆయుర్వేదం, యునాని వైద్యాలను, అలోపతి వైద్యానికి వున్నట్లుగానే ప్రతిపత్తిని ఇచ్చినప్పుడు మాత్రమే అవి గుర్తించుకు రాగలవన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ప్రజానీకం డాక్టర్ల కేంద్ర సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్. కె. తిరుమల్ మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్, ఎంకాపీ, ఇతర రాష్ట్రాలలో మాదిరిగా రాష్ట్రంలోని ప్రజానీకం డాక్టర్లను గుర్తించి విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్ల అభ్యర్థనను ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సంజీవ్ తోటి స్వాగతించారు.

శ్రీ జి. వి. రావు, డాక్టర్ జి. ఎన్. చక్రవర్తి కూడా ప్రసంగించారు.

"ఉద్యోగులలో అసంతృప్తి కొనసాగుతుంది"

కోరిన మేరకు కరవుభత్యం పెంచలేదని శ్రీ చారి ఎమ్మెల్సీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10— "కరవు భత్యాన్ని పెంచినా ఉద్యోగులలో అసంతృప్తి కొనసాగగలదు" అని తెలంగాణ ఎమ్మెల్సీ, ఎన్.జి.వోల సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. ఎస్. ఎస్. చారి పత్రికా ప్రకటనలో అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరవు భత్యంతో సమానంగా పెంచడం రూపంలో ఎత్తివేయమని కోరినా దుర్దృష్టవశాత్తు కరవు భత్యంలో సగం వాయిదాలుగా ఎండ్‌లో కలపడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అసంతృప్తి వెలిబుచ్చారు.

ఈ కరవు భత్యం పెంచడం ఇంకా కేంద్రరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య అసమానతను మానుకునే వున్నదని ప్రభుత్వ విధానం వారిని కలిగిస్తున్నదని రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యవర్గ సభ్యుడు నిర్వాహకులు శ్రీ ఎస్. క్యాసు సుందరరావు పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల రిటైర్మెంటు

ప్రతిపాదనకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కృతజ్ఞతాభివందనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10— ఉపాధ్యాయుల రిటైర్మెంట్ వయస్సు నిరవధికమని తెలియజేస్తూ ఎమ్మెల్సీ ప్రతిపాదించిన తీర్మానమును రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. క్యాసుసుందరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జూన్ 12, 13 తేదీలలో రాష్ట్రసంఘం సమావేశమౌతుంది. అప్పుడు తమకొనగల కార్యక్రమాలపై ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది.

ఇతర విషయాలతోపాటు ఈ ఉపాధ్యాయ సంఘం కొత్తగా సంఘ సహకారం అనుకూలం, తెలంగాణా ప్రాంతంలోని వ్యాపక సంస్థల ఉపాధ్యాయులకు ఇకపైన చర్చించవలసిన విషయాలను పరిశీలించగలదు.

ఇజ్రాయెల్-జోర్డాన్ దళాల కాల్పులు

అమ్మాన్, జూన్ 10— అలెన్‌బై వంతెన వద్దగల జోర్డాన్ దేశంపై ఇజ్రాయెల్ దళాలు నిన్న మోర్టారు కాల్పులు జరిపినట్లు నేడు అధికారికంగా ప్రకటించారు.

జోర్డాన్ కాలు తిరిగి ఎదురు కాల్పులు జరిపాయి.

మోటార్ సైకిలుతో లారీ ఢీ: యువకుని మృతి

భీమవరంలో జరిగిన దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జూన్ 10—శ్రీ రేగేసిన సూర్యనారాయణరాజు, శ్రీ దండబులూరి విశ్వనాథరాజు అను ఇద్దరు నిన్నరాత్రి మోటారు సైకిలుపై భీమవరం వస్తుండగా, ఇందుపై ప్రయాణిస్తున్న ఒకలారీ ఈ మోటారు సైకిలును టౌన్ స్టేషన్ సమీపంలో ఢీకొన్నది.

మోటారు సైకిల్‌మీద ప్రయాణిస్తున్న ఇద్దరు తీవ్రగాయాలతో స్పృహకోల్పోయి నెత్తుటి మడుగులో పడివుండగా చూసి కొందరు వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అయితే సూర్యనారాయణరాజు ఆసుపత్రిలో మరణించారు.

విశ్వనాథరాజుకు వేటి ఇదమం స్పృహ వచ్చింది. తమ ప్రాణానికి ఎటి ప్రమాదం లేదని తెలుస్తున్నది.

తన పోయిన సూర్యనారాయణ రాజు వయస్సు 35 సంవత్సరాలు. అతడు ఇక్కడకు రెండు మైళ్ళ దూరంలోని నరసింహపురానికి చెందిన రామభద్రరాజు కుమారుడని తెలుస్తున్నది.

విశ్వనాథరాజు కొప్పర్లె గ్రామ నివాసి శ్రీ మల్లారాజు కుమారుడు.

రాష్ట్రపతి బెల్‌గ్రేడ్ రాక

బెల్‌గ్రేడ్, జూన్ 10— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడకు వచ్చారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఇక్కడ ప్రెసిడెంట్ టిటోతో ఇంటర్వ్యూ, గోష్ఠులలోనూ, ప్రపంచ పరిస్థితిగురించి చర్చిస్తారు.

హైదరాబాద్‌లో భార్గవ కళాసౌకేతనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 10— ఇటీవల రవీంద్ర భారతి మినీ థియేటర్‌లో భార్గవ కళాసౌకేతనం ప్రారంభమైంది. సభికులను శ్రీ ఎ. టి. కె. మూర్తి ఆహ్వానించారు.

ఈ కళాసౌకేతనం వారు వెంకన్న కావురం అనే నాటికను ప్రదర్శించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. మధుసూదనరావు వందన సమర్పణ చేశారు.

జపాన్‌కు 10 వేల టన్నుల అరటిపళ్ళ ఎగుమతి

ఈ సంవత్సరంలో జరిగే సూచన

న్యూఢిల్లీ, జూన్ 10—

అరటిపళ్ళ ఎగుమతి ఈ సంవత్సరం ఇదివరకెన్నడూ జరగనంతగా అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

తవతీలోయలోని తోటలనుంచి ఈసంవత్సరం జపాన్‌కు పదివేల టన్నుల అరటిపళ్ళు ఓడలలో ఎగుమతి చేయనుండడంతో ఈ అవకాశం వచ్చింది. అరటిపళ్ళను దిగుమతి చేసుకోవడం జపాన్ ఇదే మొదటిసారి.

ఈ సంవత్సరంలో అరటిపళ్ళ ఎగుమతి మొత్తం 20 వేల టన్నులు వుంటుందని అంచనా వేస్తున్నారు. పదివేల టన్నులు పాకిస్తాన్, పోడీలేసియా, ఇతర పర్షియన్ సింధు రాజ్య దేశాలకు, పదివేల టన్నులు జపాన్‌కు ఎగుమతి అవుతాయి.

ఈ ఎగుమతుల మూలంగా కోటి రూపాయల విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది.

సూయెజ్ కాలువ మూసివేయడం మూలంగా పోలియో యూనియన్‌కు చేసే ఎగుమతులలో అంతరాయం ఏర్పడింది.

సూయెజ్ కాల్వ మూసివేసిన బదోపాలు చేసే మామూలుకంటే ఎగుమతి తగిలిందట్టు, అరటిపళ్ళ ఎగుమతి పెరుగుదల భర్తీ చేయవచ్చునని భావిస్తున్నారు.

జపాన్‌కుచేసే అరటిపళ్ళ ఎగుమతిని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్వహిస్తుంది.

మధ్యప్రాచ్యం, పర్షియన్ సింధు రాజ్య దేశాలకు చేసే ఎగుమతులను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో వి సహకార సంఘాలు నిర్వహిస్తాయి.

పది వందల అరవై అయిదు టన్నుల అరటి ఎక్కు గత సంవత్సరం నవంబరు 27 వ తేదీ ఓడపై జపాన్‌కు ఎగుమతి చేయబడింది. జపానకు 50 ఎల టన్నుల అరటిపళ్ళు ఎగుమతి చేసే అవకాశం వుందని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు.

అరటిపళ్ళ ఉత్పత్తిలో భారతదేశం రెండవది. ప్రతి సంవత్సరం 27 లక్షల టన్నుల అరటిపళ్ళు దేశంలో ఉత్పత్తి అవుతున్నాయి.

రోడ్డుప్రక్కన నిద్రిస్తున్న వారిపైగా లారీ పోగా ఇద్దరు దుర్మరణం

కథంగల్ గ్రామంవద్ద దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 10—నల్లగొండ జిల్లా కథంగల్ గ్రామంలో నిన్న మెయిన్ రోడ్డు ప్రక్కనవున్న తమ ఇండ్ల ముందు వ్యక్తులు నిద్రిస్తున్న వారిపైగా లారీ పోగా ఇద్దరు అక్కడక్కడే మరణించగా, మరి కొందరికి గాయాలు తగిలాయి. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలినవి.

